జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
శుక్రవారం | 16 | మే. 2025 | పేజీలు 5

# న్యాచురల్ ఫార్మింగ్ వైపు రైతులను ప్రోత్సహించాలి




**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**తక్కువ పెట్టుబడితో మంచి పోషక విలువలతో కూడిన పంట సాగుకు చర్యలు**

**న్యాచురల్ ఫార్మింగ్ రైతులకు ప్రత్యేకంగా ఆర్గానిక్ మార్కెట్ ఏర్పాటు**

**అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక జిల్లాలో న్యాచురల్ ఫార్మింగ్ వైపు రైతులను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో న్యాచురల్ ఫార్మింగ్ పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు.న్యాచురల్ ఫార్మింగ్ క్రింద చేపట్టిన కార్యక్రమాలను అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. న్యాచురల్ ఫార్మింగ్ పై వ్యవసాయ క్లస్టర్ వారీగా చేపట్టిన వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ 35 సంవత్సరాల క్రితం న్యాచురల్ గా చేసే వ్యవసాయం ద్వారా వచ్చే పంటలో పోషక విలువలు అధికంగా ఉండేవని, నేడు ఎరువులు అధికంగా వాడటం వల్ల రైతుకు పెట్టుబడి పెరగడంతో పాటు వచ్చే పంట దిగుబడిలో నాణ్యత ఉండటం లేదని, న్యాచురల్ ఫార్మింగ్ పెంచాల్సిన అవసరం ఉందని అన్నారు.మన పూర్వీకులు తిన్న ఆహారంలో ఉన్న పోషక విలువలలో నేడు మనకు కనీసం 20 శాతం మించి ఉండటం లేదని అన్నారు. న్యాచురల్ ఫార్మింగ్ పై విస్తృత ప్రచారం కల్పించి, దీనికి ఆసక్తి కనబరిచిన రైతుల పొలాల దగ్గర ఫీల్డ్ సాయిల్ టెస్టింగ్ చేసే యంత్రాలు తెప్పించుకొని

- మిగతా 2లో

# ఖమ్మం మాస్టర్ ప్లాన్ త్వరలో ఆమోదం

**మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**20వ డివిజన్ రామచంద్రయ్య నగర్ లో రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి**

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక నగరం అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని రూపొందించిన మాస్టర్ ప్లాన్ ఫైనల్ చేసి ప్రభుత్వంచే ఆమోదింప చేసుకుంటామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.గురువారం మంత్రి, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 20వ డివిజన్ రామచంద్రయ్య నగర్ లో టి.యు.ఎఫ్.ఐ. డి.సి. నిధులు 72 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రెవెన్యూ సంబంధించిన భూ సమస్యల అంశాలను అదనపు కలెక్టర్, మున్సిపాలిటీకి సంబంధించిన అంశాలను కమీషనర్ బాధ్యత తీసుకొని

- మిగతా 4లో



# మత్స్య పరిశోధన కేంద్రంలో మత్స్యకారులు శిక్షణ తరగతులు సద్వినియోగం చేసుకోండి



**కూసుమంచి, మే 15 (ప్రజాజ్యోతి) :** మత్స్య పరిశోధన స్థానం పాలేరు, పి.వి నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయము హైదరాబాదు వారి ఆధ్వర్యంలో మత్స్య శాఖ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాదు వారి ఆర్థిక సహకారంతో తెలంగాణ మత్స్య కారులకు జరుగుతున్న జలాశయాలలో మత్స్య అభివృద్ధి: యాజమాన్య పద్ధతులు అను అంశంపై 3 రోజుల నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమం మొదటి కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన. బి. లవకుమార్ నేషనల్ ఫెసిలిటేటర్ (మేనేజ్) మాట్లాడుతూ మత్స్య పరిశోధన స్థానం వారు కల్పిస్తున్న ఈ శిక్షణ కార్యక్రమాన్ని తెలంగాణ మత్స్య రైతులందరూ మన రాష్ట్రంలో ఉన్న సహజ జలవనరులను సద్వినియోగపరుచుకుని భవిష్యత్తులో మన తెలంగాణ రాష్ట్రాన్ని ఆక్వా హబ్ కేంద్రంగా తీర్చిదిద్దడంలో సహకరించగలరని తెలిపారు. డాక్టర్ జి. విద్యాసాగర్ రెడ్డి ప్రొఫెసర్, స్కూల్ ఆఫ్ ఫిషరీస్, సెంచూరియన్ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్, ఆర్. సీతాపూర్, పరలకేముండి, గజపతి జిల్లా, ఒడిస్సా రాష్ట్రం మాట్లాడుతూ నేషనల్ ఫిషరీస్ డిజిటల్ ప్లాట్ ఫామ్ ప్రధానమంత్రి మత్స్య కిసాన్ సంయోజనల గురించి చేపల పట్టుబడిలో మరియు నాణ్యతకు చేపట్టవలసిన జాగ్రత్తల గురించి తెలంగాణ మత్స్యకారులకు సంక్షిప్తంగా తెలియపరిచారు.డాక్టర్ ఎం. శ్యామ్ ప్రసాద్, సీనియర్ శాస్త్రవేత్త మాట్లాడుతూ జలాశయాలలో మత్స్యఅభివృద్ధి: యాజమాన్య పద్ధతులు తెలంగాణ రాష్ట్రంలో

-మిగతా 5లో

# ఆయిల్ పామ్ సాగు లక్ష్యాలను ప్రణాళికాబద్ధంగా చేరుకోవాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ఆయిల్ పామ్ పంట సాగు లాభాలను విస్తృతంగా ప్రచారం చేయాలి**

**ప్రతి వారం ఆయిల్ పామ్ సాగు తోటల ఫీల్డ్ విజిట్**

**ప్రతి గ్రామంలో మరో 10 ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు విస్తరణ చేయాలి**

**కొనుగోలు కేంద్రాలు, మార్కెట్ యార్డు లలో ఆయిల్ పామ్ సాగు లాభాలను వివరించాలి**

**ఆయిల్ పామ్ సాగు, వ్యవసాయ శాఖ పనితీరుపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**




**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక ఆయిల్ పామ్ సాగు లక్ష్యాలను ప్రణాళికాబద్ధంగా చేరుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆయిల్ పామ్ సాగు, వ్యవసాయ శాఖ పనితీరుపై అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ గత 8 నెలల కాలంలో ఖమ్మం జిల్లాలో ఆయిల్ పామ్ సాగు విస్తరణ దాదాపు రెండింతలు చేసుకోగలిగామని, దీనికి కృషి చేసిన అధికారులకు కలెక్టర్ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం లక్ష్యాలను పూర్తి చేసిన క్లస్టర్ అధికారులను

- మిగతా 2లో

# న్యాచురల్ ఫార్మింగ్ వైపు రైతులను ప్రోత్సహించాలి

(మొదటి పేజీ తరువాయి..)

సాయిల్ ప్రొఫైల్ తయారు చేయాలని కలెక్టర్ తెలిపారు.పొలాలలో ఉన్న లోపాలను పరిశీలించి న్యాచురల్ గా అధిగమించేందుకు ఎటువంటి చర్యలు చేపట్టాలని గుర్తించి రైతులకు తెలియజేయాలని కలెక్టర్ అన్నారు. రైతులు న్యాచురల్ పద్దతులను పాటిస్తున్నార లేద వ్యవసాయ విస్తరణ అధికారులు పరిశీలించాలని అన్నారు. రైతులతో ఎప్పటికప్పుడు సంప్రదించేందుకు గ్రామాలలో ఇద్దరు రైతు మిత్రలను వారం రోజులలో ఎంపిక చేసుకోవాలని అన్నారు. ఒక క్లస్టర్ లో ఒక క్రాప్, రైతులను వ్యవసాయ విస్తరణ అధికారి ఎంపిక చేసుకొని అక్కడ న్యాచురల్ ఫార్మింగ్ జరిగేలా చూడాలని, 6 నెలల తర్వాత పండిన పంటకు ఇంటిగ్రేటెడ్ మార్కెట్ దగ్గర ప్రత్యేక ఆర్గానిక్ మార్కెట్ సౌకర్యం కల్పిస్తామని అన్నారు. న్యాచురల్ ఫార్మింగ్ ద్వారా పండించిన పంటలు అమ్ముకునేందుకు కూడా యంత్రాంగం పూర్తి సహకారం అందిస్తుందని అన్నారు.ఖమ్మం జిల్లాలో ఏర్పాటు చేసే ప్రత్యేక ఆర్గానిక్ మార్కెట్ వద్ద కేవలం ఆర్గానిక్, న్యాచురల్ పద్ధతులలో పండిన పంటలు మాత్రమే అమ్ముకునేందుకు అవకాశం ఉంటుందని, ముందుగా పంట పొలాల దగ్గర పరీక్షలు నిర్వహించి, న్యాచురల్ పద్ధతిలో సాగు జరిగిందని ధృవీకరించిన తర్వాతే మార్కెట్ లో అవకాశం కల్పిస్తామని అన్నారు.మనం న్యాచురల్ ఫార్మింగ్ చేసిన తర్వాత సాయిల్ టెస్టింగ్ చేసి ఎటువంటి మార్పులు వచ్చాయో పరిశీలించాలని అన్నారు. న్యాచురల్ ఫార్మింగ్ చేసే దగ్గర రెగ్యులర్ గా సాయిల్ టెస్టింగ్ చేస్తామని, రెగ్యులర్ గా సాయిల్ ప్రొఫైల్ పెరగాలని, పెట్టుబడి తగ్గి, పంట దిగుబడి పెరగాలని అన్నారు.న్యాచురల్ ఫార్మింగ్ ద్వారా పంటలు పండించే రైతుల పద్దతులను గ్రామాలలో ఇతర రైతులకు చూపించాలని అన్నారు. న్యాచురల్ ఫార్మింగ్ కు డిమాండ్ వచ్చిన తర్వాత గ్రామాల వారీగా కూడా మనం ఆర్గానిక్ మార్కెట్ ఏర్పాటుకు చర్యలు చేపడతామని అన్నారు.



ఆర్గానిక్ పద్దతుల్లో సాగుచేసిన పంటలను తినడం వల్ల మన ఆరోగ్యం బాగుంటుందని దీని పట్ల ప్రజలలో విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ తెలిపారు. న్యాచురల్ పద్దతుల్లో సాగు చేసే రైతులకు అవసరమైన పశువుల మల విసర్జనలు, ఇతర ఇన్ పుట్ పరికరాలను అందేలా ప్రణాళిక సిద్ధం చేసుకుంటున్నామని అన్నారు.ఆర్గానిక్ ఫార్మర్ రామిరెడ్డి మాట్లాడుతూ,25 సంవత్సరాల నుంచి వర్మి కంపోస్ట్ తయారు చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన ఆర్గానిక్ మార్కెట్ ఏర్పాటు చేస్తే రైతులు న్యాచురల్ ఫార్మింగ్ వైపు పెద్ద ఎత్తున ముందుకు వచ్చే ఆస్కారం ఉంటుందని అన్నారు. రైతులకు న్యాచురల్ ఫార్మింగ్ చేసేందుకు వీలుగా ఇన్ పుట్ యూనిట్లను అందించేందుకు గల అవకాశాలను పరిశీలించాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో జిల్లా హార్టికల్చర్ సెరికల్చర్ అధికారి ఎం.వి. మధుసూదన్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా సహకార అధికారి గంగాధర్, నీటిపారుదల శాఖ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, ఏ.ఈ.ఓలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగు లక్ష్యాలను ప్రణాళికాబద్ధంగా చేరుకోవాలి

(మొదటి పేజీ తరువాయి..)

అభినందిస్తూ వారి అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి మండలంలో అధికంగా ఆయిల్ పామ్ సాగు విస్తరణ చేసిన క్లస్టర్, తక్కువ జరిగిన క్లస్టర్ మధ్యలో గల అంతరాలను, కారణాలను తెలుసుకొని మంచి ఫలితాలు సాధిస్తున్న క్లస్టర్ లలో అనుసరిస్తున్న పద్ధతులను అందరూ పాటించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ఆయిల్ పామ్ సాగుకు అనుకూలంగా డీడీలు తీసిన రైతులు వచ్చే వానాకాలం ఇతర పంటలు వేయకుండా జాగ్రత్త వహించాలని, వానాకాలం నుంచి డీడీలు తీసిన రైతుల పొలాల్లో ఆయిల్ పామ్ మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలని, రైతుల దగ్గర నుంచి డ్రిప్ ఇరిగేషన్ ఏర్పాటుకు కూడా డీడీలు స్వీకరించి ఆ సౌకర్యం కల్పించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు.ఆయిల్ పామ్ పంటకు కోతుల బెడద ఉండదని, వరదలు వచ్చినా సమస్య ఉండదని, 4 సంవత్సరాల వరకు అంతర పంటల ద్వారా ఆదాయం వస్తుందని, తర్వాత ఎకరానికి అధిక లాభాలు వస్తాయని అన్నారు. క్లస్టర్ పరిధిలో ఉన్న పెద్ద రైతులను ముందుగా సంప్రదించి వారికి ఉన్న భూమిలో కొంత భాగంలో ఆయిల్ పామ్ పంట సాగు జరిగేలా చూడాలని కలెక్టర్ తెలిపారు.వ్యవసాయ విస్తరణ, హార్టికల్చర్ అధికారులు రైతుల పొలాల దగ్గరికి వెళ్లి ఆయిల్ పామ్ పండిస్తున్న రైతులతో మాట్లాడించాలని కలెక్టర్ తెలిపారు. వ్యవసాయ విస్తరణ అధికారి తన క్లస్టర్ లోని ప్రతి గ్రామంలో కనీసం 10 ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు విస్తరించేలా చర్యలు చేపట్టాలని, మనం కేటాయించిన లక్ష్యం చాలా తక్కువగా ఉందని, దీనిని ఎట్టి పరిస్థితుల్లో పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు.గ్రామంలో 100 ఎకరాలలో ఆయిల్ పంట సాగు విస్తరణ జరిగితే అక్కడ కలెక్షన్ సెంటర్ కూడా ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. మన దేశంలో ఎక్కువ శాతం అవసరమైన వంటనూనె ఇతర దేశాల నుంచి వస్తుందని, మన రైతులు పండించే పంటకు తప్పనిసరిగా అద్భుతమైన మార్కెట్ ఉంటుందని, దీని గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు.జిల్లాలో ఉన్న ధాన్యం, మిర్చి, పత్తి పంట కొనుగోలు కేంద్రాల వద్ద ఆయిల్ పామ్ ఫ్లెక్సీలు, వ్యవసాయ మార్కెట్ యార్డు లలో డిజిటల్ బోర్డులు ఏర్పాటు చేసి ఆయిల్ పామ్ సాగు లాభాలను వివరించాలని కలెక్టర్ అన్నారు. మక్క, వరి, పత్తి, మిర్చి పంటలు



సాగు చేయడం వల్ల వచ్చే ఆదాయం, ఆయిల్ పామ్ పంట వల్ల వచ్చే ఆదాయం వివరాలతో కరపత్రాలను ముద్రించాలని అన్నారు.ఖమ్మం జిల్లాలో ఉన్న ఆయిల్ పామ్ సాగు తోటలను రైతులు పరిశీలించేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. 40 మంది రైతులను సమీకరించి వారికి బస్సు ఏర్పాటు చేసి ఫీల్డ్ విజిట్ తీసుకుని వెళ్లాలని, మన జిల్లాలో వచ్చే వారం నుంచి రెగ్యులర్ గా ఫీల్డ్ విజిట్ జరగాలని, ప్రతి క్లస్టర్ నుంచి ఫీల్డ్ విజిట్ చేసేందుకు రైతులను గుర్తించి వివరాలు అందించాలని కలెక్టర్ తెలిపారు.నకిలీ విత్తనాలు అమ్మే వారి పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. మన క్లస్టర్ పరిధిలో మిర్చి క్లస్టర్ ఎన్ని ఉన్నాయో పరిశీలించి తనిఖీ చేయాలని, నర్సరీ అనుమతి ఉందా, నిబంధనలు పాటిస్తున్నారా వంటివి గమనించాలని అన్నారు.రైతులు విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా రశీదు పొందాలని, ఈ అంశాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని కలెక్టర్ వ్యవసాయ అధికారులను ఆదేశించారు. గ్రామాలలో నివాసం ఉండే వారి వద్ద నుంచి మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని అన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ ఆయిల్ పామ్, ఉద్యానశాఖ బ్రోచర్ లను ఆవిష్కరించారు.ఈ సమావేశంలో జిల్లా హార్టికల్చర్ సెరికల్చర్ అధికారి ఎం.వి. మధుసూదన్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా సహకార అధికారి గంగాధర్, నీటిపారుదల శాఖ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, ఏ.ఈ.ఓలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి ఆడబిడ్డ పెళ్లికి ఆర్థిక సహాయం అందించిన బాణాల లక్ష్మణ్



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక ఖమ్మం నగరంలోని 3 టౌన్ ప్రాంతం 46వ డివిజన్ లో నివసిస్తున్న పేదింటి బిడ్డ మాదాసు శ్రీను ,కళ్యాణి ల కుమార్తె సింధు వివాహానికి సిటీ కాంగ్రెస్ ఓబీసీ చైర్మన్ బాణాల లక్ష్మణ్ తన వంతు సహాయంగా 5000/వి రూపాయలను ఆ కుటుంబానికి అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ విధంగా పేద వారికి, ఆపదలో ఉన్న వారికి మీకు అండగా నేనున్నానంటూ ఆపద లో ఉన్న వారికి ఆర్థిక సహాయం అందిస్తూ 46 వ డివిజన్ ప్రజల కష్ట సుఖాలలో పాలుపంచుకుంటూ ఆ డివిజన్ ప్రజలకు ఆపద్బాంధవుడు లా నిలుస్తున్న బాణాల లక్ష్మణ్ ను డివిజన్ ప్రజల అభినందనలతో పాటు పెద్దలు ఆశీర్వదిస్తున్నారు. నిత్యం ప్రజా క్షేత్రం లో ఉంటూ గెలుపోటములతో సంబంధం లేకుండా ఆ పార్టీ ఈ పార్టీ అనే తారతమ్యాలు లేకుండా సమస్య ఎక్కడుంటే అక్కడకు నేరుగా వెళ్లి పరిష్కరించే అరుదైన నాయకుడు గా పేరు తెచ్చుకున్నారు బాణాల లక్ష్మణ్ అదే విధంగా డివిజన్ పెద్దలు సిపిఐ సీనియర్ నాయకులు జెట్ట కృష్ణయ్య ,గారు వెయ్యి రూపాయలు అందచేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీసీ సెల్ అధ్యక్షులు తుపాకుల మధు, డివిజన్ కాంగ్రెస్ నాయకులు ఎమ్మా రామ కృష్ణ, మేకల అశోక్ యాదవ్, పూసా నాగేశ్వరరావు, వెంకటేశ్వర రావు, సింగారపు మమత మాదాసు కవిత తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు ఆర్థికచేయుతనిచ్చిన రామా రాహుల్

### వికలాంగుడికి ట్రై సైకిల్ తో పాటు వృద్ధులకు రూ.50వేల అర్థిక సహాయం

**కూసుమంచి, మే 15 (ప్రజా జ్యోతి) :** మండలంలోని మునిగేపల్లి గ్రామానికి చెందిన రామా నరేందర్ పెద్ద కుమారుడు రాహుల్ సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తుండగా తన మొదటి నెల జీతమును మునిగేపల్లి గ్రామానికి చెందిన వికలాంగులకు ట్రై సైకిల్, వృద్ధులకు నిరుపేదలకు రూ.4000 చొప్పున నగదును మొత్తంగా సుమారు 50 వేల రూపాయల విలువైనటువంటి ఆర్థిక చేయూతను వితరణ చేశారు. కాగా గురువారం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు జొన్నలగడ్డ రవికుమార్, రామ శ్రీనివాసరావు చేతులు మీదుగా బాధితులకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న వయస్సులో ప్రజలకు సేవ చేయాలనే ఆలోచన మంచి పరిణామమని కొనియాడారు. భవిష్యత్ లో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని చేపట్టాలని అకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మునిగేపల్లి కాంగ్రెస్ నాయకులు ఎస్కే. సైదులు, అప్పగాని రామ్మూర్తి, రామా నరేందర్, రామా నాగేశ్వరరావు, కామినేని అజయ్, ములుగురు బొందయ్య ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామ రాహుల్ ని చిన్న వయసులో సేవా భావాన్ని కలిగి ఉండటాన్ని గ్రామ పెద్దలు అభినందించినారు.



## అక్రమ ఫైనాన్స్, చిట్స్ నిర్వహిస్తున్న వ్యాపారుల ఇండ్లలో సోదాలు

### 62 ఖాళీ బ్యాంక్ చెక్స్, 82 ప్రాంసరీ నోట్లు స్వాధీనం ఆరుగురిపై కేసు నమోదు

### ఖమ్మం టౌన్ ఏసీపీ రమణమూర్తి

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక నిబంధనలకు విరుద్ధంగా చిటీలు, ఫైనాన్స్,గిరిగిరి వ్యాపారం నిర్వహిస్తున్న పలువురి ఇండ్లలో ఖమ్మం టౌన్ డివిజన్ పోలీసులు సోదాలు నిర్వహించినట్లు ఖమ్మం టౌన్ ఏసీపీ రమణమూర్తి తెలిపారు.పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు గురువారం నగరంలోని పాకబండ బజార్, టిడ్జీవోస్ కాలనీ,వేణుగోపాలనగర్, పంపింగ్ వెల్ రోడ్డు,గాంధీనగర్, ఆల్లీపురం, కొత్తగూడెం, మంచుకొండ ప్రాంతాలలో నిబంధనలు విరుద్ధంగా నిర్వహిస్తున్న అనాధికార చిట్స్, అధిక వడ్డీలతో ప్రజలను పీడిస్తున్న ఫైనాన్స్,గిరిగిరి వ్యాపారుల ఇండ్లలో ఏకకాలంలో 8 చోట్ల దాడులు నిర్వహించి తనిఖీలు చేసినట్లు తెలిపారు.లక్షల విలువ చేసే 62 ఖాళీ బ్యాంక్ చెక్స్, 82 ప్రాంసరీ నోట్లు, 12 చిట్టి బుక్స్ లభ్యమయ్యాయినట్లు తెలిపారు. చిట్ నిర్వహకులు తమ కస్టమర్ల నుండి సేకరించిన డబ్బును చెల్లించకుండా ఇబ్బందులకు గురిచేయడం, దౌర్జన్యాలు, దాడులు చేయడం వంటి ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో నగరంలో అక్రమంగా నిర్వహిస్తున్న చిట్స్, ఫైనాన్స్ వ్యాపారుల ఇండ్లలో తనిఖీ చేసి ఆరుగురిలో అక్రమాలు జరుగుతున్నట్లు గుర్తించి వారిపై ఖమ్మం వన్ టౌన్ ,టూ టౌన్, ఖ[illegible]నపూరం హవేలీ,రఘునాధపాలెం పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజల అవసరాలను అసరగా తీసుకొని గిరిగిరి పేరుతో అధిక వడ్డీ వ్యాపారాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని ఏసీపీ హెచ్చరించారు. ఎవరైనా అనాధికార చిట్టీలు, అక్రమ ఫైనాన్స్,గిరిగిరి నిర్వహిస్తే స్థానిక పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

## ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ పంపిణీ

### పంపిణీ చేసిన మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోట్రు అర్జున్ రావు



**కల్లూరు, మే 15 (ప్రజా జ్యోతి) :** పెరిగిన ఎండ తీవ్రతల దృష్ట్యా ఉపాధి హామీ కూలీలకు వడదెబ్బ తగలకుండా ఉండేందుకు స్థానిక శాసన సభ్యురాలు మట్ట రాగమయి,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ సూచనల మేరకు మండల పరిధిలోని యర్రబోయినపల్లి గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోట్రు అర్జున్ రావు ఇటీవల అనారోగ్యంతో మరణించిన తన తండ్రి గారైన పోట్రు భద్రయ్య జ్ఞాపకార్థంగా గురువారం మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన తగు జాగ్రత్తలను సూచించడం జరిగింది. అనారోగ్య పరిస్థితుల లక్షణాలు ఏమైనా కనిపిస్తే తక్షణమే డాక్టర్ సలహాల మేరకు వైద్యం చేయించుకోవడం మంచిదని అన్నారు.ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో నిర్లక్ష్యం చేయొద్దని అన్నారు.పని వేళల్లో సమయపాలన పాటించాలని ఎండ తీవ్రతలు పెరగక ముందే కనీస వేతనం వచ్చేలా పనిచేసి ఇంటికి చేరుకోవాలని అన్నారు. అదేవిధంగా పంచాయతీ కార్యాలయానికి వివిధ పనులపై వచ్చే ప్రజలకు మంచినీటి అవసరతను తీర్చేందుకు వాటర్ క్యాన్ లు బహూకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ దొడ్డపునేని శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు నల్లగట్ల పుల్లయ్య,గూడ జోజి,సింగిశాల సునీత,గ్రామ సెక్రెటరీ ఎస్ కే సైదులు,ఉపాధి హామీ కూలీలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## 11 కుటుంబాలకు పొంగులేటి ఆత్మీయ భరోసా

### కుటుంబ సభ్యులకు అందజేసిన కూసుమంచి క్యాంప్ కార్యాలయం ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి

**కూసుమంచి, మే 15 (ప్రజా జ్యోతి) :** మృతుల కుటుంబాలకు ఆర్థిక చేయూతను అందించేందుకు రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పొంగులేటి ఆత్మీయ భరోసా ను గురువారం కూసుమంచి మండలంలోని 9 గ్రామాల్లో 11 కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు. ఇటీవలే పలు కారణాలతో చనిపోయిన వ్యక్తుల కుటుంబాలను ఆదుకునేందుకు గాను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రతి కుటుంబానికి రూ.10వేల చొప్పున ఆర్థిక సహాయం చేస్తానని ప్రకటించగా, ఆ తరరువాత నుంచి మొత్తం 11 మంది మృతి చెందారు. మండలం పరిధిలోని వివిధ గ్రామాలైన నాయకన్ గూడెం -3, పెరికసింగారం-1, కొత్తూరు -1, నర్సింహులు గూడెం -1, లాల్ సింగ్ తండా-1, గైగొళ్ళపల్లి-1, బోడియాతండా-1,





కూసుమంచి -1, లోక్యతండా -1మొత్తం9 గ్రామాల్లో 11 కుటుంబాలకు కూసుమంచి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి కూసుమంచి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అండగా నిలుస్తారని అన్నారు. చనిపోయిన వ్యక్తులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. వారి కుటుంబాలకు సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి, మాజీ ఎంపీపీ జూకూరి గోపాలరావు, మండల పార్టీ అధ్యక్షుడు మట్టె గురవయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వడ్తియా సెత్రామ్ నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బజ్జూరి వెంకట్ రెడ్డి, మహ్మద్ హాఫీజుద్దీన్, పెండ్ర అంజయ్య, చాట్ల పరుశురాం, మారోజు భీష్మాచారి, కంచర్ల వీరారెడ్డి, చెన్నా మోహన్, భారీ వీరభద్రం, ఎండీ.అహ్మద్ అలీ, కందుల రవి, పెద్దిరెడ్డి, వీరు ,జనార్దన్ గౌడ్, కొండా మహిపాల్, శేఖర్ రెడ్డి, రఫీ, మల్సూరు, కోటేశ్వరరావు, ధరావత్ వెంకట్, దారావత్ సుందర్, నరసింహ,లక్ష్మారెడ్డి, శ్రీధర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ మంగ్య, అంజిరెడ్డి, యూత్ మండల అధ్యక్షుడు బయ్యా వినయ్, లింగేశ్వర్ వివిధ గ్రామాల గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిద్దాం

### ఐ.ఎన్.టి.యు.సి బ్రాంచ్ కార్యదర్శి తీగల క్రాంతి కుమార్

**సత్తుపల్లి, మే 15 (ప్రజా జ్యోతి) :** కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్.డి.ఏ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ కార్మిక హక్కులను కాలరాసి కార్మికులను తిరిగి బానిసలుగా మార్చేలా కుట్రలు పన్నుతున్నదని సత్తుపల్లి ఐఎన్టియుసి బ్రాంచ్ సెక్రెటరీ తీగల క్రాంతి కుమార్ అన్నారు. 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా విభజించి కార్మికుల సమ్మె హక్కును భగ్నం చేయడం,బోనస్ యాక్టును రద్దు చేయడం, గ్రాట్యుటీ చట్టాన్ని యజమాన్యానికి అనుకూలంగా మార్చడం, కార్మికులకు ఉద్యోగ భద్రత లేకుండా చేయడం, ఉద్యోగులకు కనీస సౌకర్యాలను కల్పించకపోవడం, యాజమాన్యాలకే నిర్ణయాధికారం ఉండడం, కార్మిక సంఘాలను నిర్వీర్యం చేయడం వంటి కుట్రలను పన్నుతున్నదని క్రాంతి కుమార్ అన్నారు.ఇప్పటికే 12 గంటల పని విధానాన్ని ప్రవేశపెట్టాలని ప్రయత్నించడం,ఇలాంటి కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశ వ్యాప్తంగా జాతీయ కార్మిక సంఘాలు మే 20న సార్వత్రిక ఒక రోజు సమ్మెకు పిలుపునివ్వడం జరిగిందని అన్నారు. జాతీయ స్థాయిలో ఐఎన్టియూసీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ జి.సంజీవరెడ్డి, ఐఎన్టియూసీ సెక్రటరీ జనరల్,రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ బి.జనక్ ప్రసాద్ మరియు ఐ.ఎన్.టి.యు.సి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ నాయకత్వంలో ఐఎన్టియుసి దేశవ్యాప్త సమ్మెకు పూర్తి మద్దతును ప్రకటిస్తున్నదని తెలియజేశారు.కార్మికులంతా ఐకమత్యంతో ఉండి ఈ సమ్మెను విజయవంతం చేయవలసిన అవసరం ఉందన్నారు. 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా విభజించడని వ్యతిరేకించడం తో పాటుగా ,సింగరేణిలో నూతనంగా బొగ్గు గనులు ఏర్పాటు చేయాలని ,పెర్క్స్ పై విధిస్తున్న ఇన్కమ్ టాక్స్ ను తిరిగి కార్మికులకు యాజమాన్యం చెల్లించాలని ,కార్మికులకు కనీస పెన్షన్ ఇవ్వాలని తదితర డిమాండ్ల తో ఈ సమ్మెకు జాతీయ సంఘాలు పిలుపునిచ్చాయి. కార్మికులు తమ రక్తాన్ని చెమటగా మార్చి దేశ జీడీపీ వృద్ధిలో తమ వంతుగా కీలక పాత్ర పోషిస్తున్న దేశ కార్మిక శక్తిని కాపాడుకోవడానికి , కార్మికుల కుటుంబాలను నిలబెట్టుకోవడానికి , మే 20 న చేస్తున్న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయవలసిన బాధ్యత మన అందరి పైన ఉందని అన్నారు.అదేవిధంగా కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన మోడీ నేతృత్వంలోని ఎన్.డి.ఏ ప్రభుత్వం సింగరేణి బొగ్గు బ్లాక్ లను వేలం పాటలో పెట్టి ఇప్పటికే రెండు మూడు బ్లాకులను ప్రైవేటు వారికి కట్టబెట్టింది. ఇప్పటికైనా కార్మిక వర్గం అంతా ఐకమత్యంతో ఉండి సింగరేణి సంస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని గ్రహించాలి.136 సంవత్సరాల చరిత్ర కలిగిన సింగరేణి సంస్థ కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాల వల్ల సంస్థ మనుగడ ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా కార్మికులంతా ఐక్యంగా పోరాడవలసిన అవసరం ఉన్నదని అందులో భాగంగా మే 20న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయవలసిన ఆవశ్యకత ఎంతో ఉందన్నారు.కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక నిర్ణయాలను వెంటనే ఉపసంహరించుకోవాలని కార్మికుల పక్షాన ఐఎన్టియుసి యూనియన్ ఎల్లప్పుడు పోరాటం చేస్తుందని తెలిపారు.





# దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా సత్తుపల్లి నియోజకవర్గంలో ఎగ్జిట్‌లు

### మంత్రితుమ్మల చొరవ, ఎమ్మెల్యే మట్టా ప్రయత్నంతో రైతులకు మేలు

### జూలై 2 లోపు హైవే పనులు పూర్తి చేయాలి తుమ్మల ఆదేశం

**సత్తుపల్లి, మే 15 (ప్రజా జ్యోతి) :** దేశ చరిత్రలో ఎప్పుడు లేని విధంగా గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డు ఎగ్జిట్ లు లేకపోవడంతో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ దృష్టికి తీసుకెళ్లగా వారు కేంద్రమంత్రి తో మాట్లాడి నియోజకవర్గంలో 3 ఎగ్జిట్లను రైతుల కోసం, ప్రయాణికుల సౌకర్యార్థం కోసం ఏర్పాటు చేసిన ఘనత వారికే దక్కిందన్నారు. వేంసూర్ మండలంలో గురువారం మంత్రి తుమ్మల,ఎమ్మెల్యేతో కలిసి గ్రీన్ ఫీల్డ్ హైవే పనులను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ జూలై 2వ తారీఖు వరకు పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ ఎగ్జిట్ పెట్టడం వల్ల రైతులకు పొలాల్లో వెళ్లేందుకు, ట్రాక్టర్లకు రవాణాకు ఎంతగానో ఉపయోగపడుతుందని, ఎగ్జిట్ వల్ల ప్రయాణికులు సులభంగా గమ్యానికి చేరుకోవచ్చని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరావు సహకారంతో నియోజకవర్గం అభివృద్ధి పథంలో ఉంటుందని ఎమ్మెల్యే వారికి ధన్యవాదాలు తెలిపారు. రైతులకు ఇంత మేలు చేసినందుకు రైతులందరూ కలిసి ఎమ్మెల్యే దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ లు దోమ ఆనంద్ బాబు,భాగం నీరజ ప్రభాకర్ చౌదరి,ఐదు మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.





# నేహాల్ ని సత్కరించిన డా.రత్న తారక రాజన్న,డా.కావేటి రాధాకృష్ణమూర్తి

**కల్లూరు, మే 15 (ప్రజా జ్యోతి) :** మండల పరిధిలోని పేరువంచ వాసి ఉబ్బన వెంకట నరసయ్య కుమారుడు నేహాల్ ఇటీవల జరిగిన పదవ తరగతి పరీక్షల్లో 568 మార్కులతో ఉత్తీర్ణత సాధించాడు.వెంకట నరసయ్య కూలి నాలి చేస్తూ తన జీవనాన్ని కొనసాగిస్తున్నప్పటికీ కుమారుడు నేహాల్ ను సత్తుపల్లి చైతన్య టెక్నో స్కూల్లో చదివించాడు.నేహాల్ ఇన్ని మార్కులు సాధించడంతో వెంకట నరసయ్య ఆనందభాష్పాలకు అంతులేదు.ఈ విషయాన్ని పలు ప్రముఖులను పిలుచుకొని తనదైన శైలిలో ఘన వేడుకను నిర్వహించుకున్నాడు.అందులో భాగంగా సత్య నాగ స్వచ్ఛంద సేవా సొసైటీ చైర్మన్ డాక్టర్ కావేటి రాధాకృష్ణమూర్తి,ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ పోలీస్ ప్రెస్ మీడియా అధ్యక్షుడు డాక్టర్ రత్న తారక రాజన్న,ఎస్తేరు లు నేహాల్ ను శాలువాతో సత్కరించి మేమెంటో అందజేశారు.మధిర ఆర్కే ఫౌండేషన్ యాజమాన్యం కూడా నేహాల్ కు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కావేటి మాట్లాడుతూ నేహాల్ ను అభినందించి తన తండ్రి కష్టాన్ని ఎరిగి చక్కని చదువు చదివి రానున్న రోజుల్లో మంచి అధికారిక స్థానంలో ఉండాలని



సూచించారు.డాక్టర్ రత్న తారక మాట్లాడుతూ ఈ విధంగా పిల్లలందరూ తమ తల్లిదండ్రులకు సహకరిస్తే తప్పకుండా మనము ఒక మంచి భవిష్యత్తు కలిగిన దేశాన్ని చూస్తామని నేహాల్ ను అభినందించి ఉన్నత విద్యను అభ్యసించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బంధువులు శ్రేయోభిలాషులు అధికారులు పలు సంస్థ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సందర్శకులను అలరిస్తున్న ఖమ్మం పేవిలియన్ గ్రౌండ్స్ లో లండన్ బ్రిడ్జి ఎగ్జిభిషన్

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక ఖమ్మం నగరం పెవిలియన్ గ్రౌండ్స్ లో ఏర్పాటు చేసిన శంకర హ్యాండ్లూమ్ అండ్ హ్యాండీక్రాఫ్ట్స్ ఫన్ ఫెయిర్ ఎగ్జిభిషన్ సందర్శకులను అలరిస్తోంది. ఈ నెల మొదటి వారం లో దీనిని లాంచనంగా ప్రారంభిచారు. లండన్ బ్రిడ్జి ప్రధాన ఆకర్షణ గల నిలువెత్తు ముఖ ద్వారం చూపరులను ఇట్టే ఆకర్షిస్తోంది. కాశ్మీర్ సిటీ అందాలు పోలిన ఏర్పాటు మరో ప్రత్యేక ఆకర్షణ గా చెప్పవచ్చు. ప్రతి రోజు సాయంత్రం 4 గంటల నుండి రాత్రి 10గంటల వరకు నిర్వహించే ఈ ఎగ్జిభీషన్ లో జేయుంట్ వీల్, టోరో టోరో, బ్రేక్ డాన్స్, బౌన్సర్, మినీ ట్రైన్, మినీ కార్ తో పాటు పిల్లలకు, యువత కు నచ్చే పలు అంశాలు ఏర్పాటు చేశారు. ఇవేగాక వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన స్టాల్స్ కుడా పెద్ద సంఖ్యలో కొలువు దిరాయి. ముఖ్యంగా పిల్లల బొమ్మలు, డ్రెస్ లు, బ్యాంగిల్స్, పింగాణి వస్తువులు, జ్యువలరీ తదితర స్టాల్స్ ఎక్కువ సంఖ్య లో పెట్టారు. ఈ సందర్బంగా ఎగ్జిభీషన్ నిర్వాహకులు కొండపల్లి కుమార్ మాట్లాడుతూ పిల్లలకు, కాలేజ్ యువతకు వేసవి సెలవులు కావటంతో ప్రతి రోజూ సాయంత్రం సమయాన్ని కుటుంబ యుక్తంగా వచ్చి సరదాగా ఆహ్లాదంగా గడిపి లండన్ బ్రిడ్జి వద్ద సెల్ఫీ కూడా తీసుకుంటున్నారని పేర్కొన్నారు. దాదాపు 45రోజుల పాటు సాగె ఈ ఎగ్జిభీషన్ ఖమ్మం ప్రజల ఆధారాభిమానాలు చూ రగొంటున్నందుకు సంతోషంగా ఉందన్నారు.





# ఖమ్మం మాస్టర్ ప్లాన్ త్వరలో ఆమోదం

(మొదటి పేజీ తరువాయి..)



పరిష్కరించాలని అన్నారు.ఖమ్మం నగర అభివృద్ధి మాస్టర్ ప్లాన్ త్వరలోనే ఆమోదించడం జరుగుతుందని, ఫైనల్ చేసే ముందు ప్రజాప్రతినిధులను సంప్రదిస్తామని అన్నారు. ఖమ్మం మాస్టర్ ప్లాన్ ఆమోదం పొందిన తర్వాత పెండింగ్ భవన నిర్మాణాలు అనుమతులు త్వరగా జారీ చేయాలని అన్నారు.ప్రభుత్వ భూములను రక్షించి ప్రజలకు ఉపయోగపడే విధంగా చేయాలని అదనపు కలెక్టర్ కు సూచించారు. నగర అభివృద్ధికి మనమంతా సమిష్టిగా కృషి చేయాలని అన్నారు. నగరంలో పేద ప్రజలకు మధ్య తరగతి వారికి ఏం కావాలో ఒక్కొక్కటిగా పూర్తి చేసే బాధ్యత తాను తీసుకుంటానని, ప్రశాంతమైన ప్రగతి సాధించిన ఖమ్మంను తయారు చేస్తామని అన్నారు.పేదలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన అన్ని రకాల హామీలను అమలు చేస్తూ అభివృద్ధి పనులను కూడా ఎక్కడ వెనకాడకుండా పూర్తి చేస్తామని అన్నారు.ఈ సందర్భంగా నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూలి నగర అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ తయారు చేశామని, వచ్చే వారం నాటికి డ్రాఫ్ట్ నోటిఫికేషన్ వెలువడుతుందని తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య 58 ప్రకారం పట్టాలు సంబంధించి రెవెన్యూ శాఖతో సమన్వయం చేసుకుంటూ వెరిఫికేషన్ చేస్తున్నామని, ఇది పూర్తయిన తర్వాత ప్రత్యేక రెవెన్యూ క్యాంపెయిన్ నిర్వహించి అర్హులకు ఇంటి పట్టాలు, హౌస్ నెంబర్ కేటాయిస్తామని అన్నారు.ప్రభుత్వ భూముల సంరక్షణకు కూడా కోర్టు ఆదేశాల ప్రకారం ఏడి సర్వే అండ్ ల్యాండ్ అధికారులతో ప్రత్యేకంగా సర్వే నిర్వహించి ప్రభుత్వ భూమికి ఫెన్సింగ్ వేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో లిఅదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ,నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు సంబంధించిన భూములు ఆక్రమణకు గురైనట్లు సమాచారం అందిందని, రేపటి వరకు దానిని స్వాధీనం చేసుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నగర మేయర్ పూనుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతీమా జోహారా, స్థానిక కార్పొరేటర్ ప్రశాంతి లక్ష్మి, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జల్లేపల్లిలో వడగాలులకు మరణించిన ఇండ్ల రాజమ్మ



**తిరుమలాయపాలెం, మే 15, ప్రజా జ్యోతి :** తిరుమలాయ పాలెం మండల పరిధిలోని జల్లేపల్లి గ్రామంలో గురువారం నాడు తీవ్రంగా వీస్తున్న వడగాలులకు ఇండ్ల రాజమ్మ (58) మధ్యాహ్నం ఆమె స్వగృహంలో మరణించారు. గత మూడు రోజులుగా రాష్ట్రంలో అత్యధిక ఉష్ణోగ్రతలో పాటుగా అధిక ఎండలు, వడగాలులు వీస్తున్న క్రమంలో మండల పరిధిలోని జల్లేపల్లి గ్రామంలో ఇండ్ల రాజమ్మ (భర్త చిలకయ్య) గత రెండు రోజులుగా తీవ్రంగా కొడుతున్న ఎండ దెబ్బ తగిలి అస్వస్థకు గురి అయిన రాజమ్మ గురువారం నాడు మధ్యాహ్నం తమ స్వహగృహంలో తుది శ్వాస విడిచారని మనవడు ఇండ్ల ఉమేష్ తెలియజేశాడు.

# పలు అభివృద్ధి, నిర్మాణ పనులకు ప్రభుత్వ స్థలాలు పరిశీలించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక జిల్లాలో పలు అభివృద్ధి, నిర్మాణాల పనులకు అవసరమైన ప్రభుత్వ స్థలాలను గుర్తించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్, రఘునాథపాలెం మండలంలో పర్యటించారు. ప్రభుత్వం చేపట్టే నూతన నిర్మాణాలకు స్థల సేకరణ కోసం పలు ప్రాంతాలను కలెక్టర్ పరిశీలించారు. టిటిడి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నిర్మాణం కోసం పువ్వాడ ఉదయ్ నగర్ గుట్ట పైకి ఎక్కి అనువైన స్థలం, రహదారికి మార్గాలను అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జింకలతండా, పువ్వాడ ఉదయ్ నగర్ ల పూర్తిస్థాయి స్థలాల మ్యాప్ లను సిద్దంచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంట రఘునాథపాలెం తహసీల్దార్ లూథర్ విల్సన్, సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.



# కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక కార్యక్రమాలకు నిరసన

## మే 20న దేశవ్యాప్త సమ్మెకు పిలుపు

## మండలంలో విస్తృత ప్రచారం, ప్రభుత్వ కార్యాలయాలలో సమ్మె నోటీసులు

## సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు వసపోంగు వీరన్న

**తిరుమలాయపాలెం, మే 15, ప్రజాజ్యోతి :** ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మే 20వ తారీకున జాతీయ కార్మిక సంఘాలు ఇచ్చిన దేశవ్యాప్త సమ్మె పిలుపును జయప్రదం చేయాలని కోరుతూ తిరుమలాయపాలెం మండలంలో వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో సిఐటియు ఆధ్వర్యంలో సమ్మె నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు వసపొంగు వీరన్న మాట్లాడుతూ స్వతంత్రం రాకముందు, స్వతంత్రం వచ్చిన తర్వాత అనేక కార్మిక సంఘాల నాయకుల పోరాట ఫలితంగా కార్మిక హక్కులను కాపాడే 44 చట్టాలు తీసుకొచ్చారని, కానీ నరేంద్ర మోడీ 11 సంవత్సరాల పరిపాలనలో ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా కుట్ర పన్ని కరోనా సమయంలో ఎలాంటి చర్చలు లేకుండా కార్మిక సంఘాలతో సమావేశం పెట్టకుండా పెట్టుబడిదారులకు అనుకూలంగా, కార్మిక చట్టాలను రద్దు చేశారని వీటికి వ్యతిరేకంగా, కార్మికుల కనీస వేతనం అమలు చేయాలని 60 సంవత్సరాలు దాటిన ప్రతి అసంఘటిత కార్మికులకు పదివేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని, అదేవిధంగా దేశంలో పనిచేస్తున్న స్కీం వర్కర్లు ఆశాలు, అంగన్వాడీలు మధ్యాహ్న భోజన కార్మికులు, ఐకెపి వివో ఏ,



గ్రామదీపికలను ప్రభుత్వ ఉద్యోగస్తులుగా గుర్తించాలని గ్రామపంచాయతీ కార్మికులకు ఇబ్బందిగా ఉన్న మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేసి కేటగిరీల వారిగా వేతనాలు ఇవ్వాలని, హమాలీ, కూలీలకు కార్మికులకు ప్రత్యేక వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాలను డిమాండ్ చేశారు మే 20వ తారీకున జరిగే దేశవ్యాప్త సమ్మెలో సంఘటిత అసంఘటిత వివిధ స్కీములలో పనిచేస్తున్న స్కీము వర్కర్లు అందరూ కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని ఈ సమ్మెను జయప్రదం చేయాలని కార్మిక వర్గానికి వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ రంగాల కార్మికులు పాల్గొని సమ్మెకు సంఘీభావం తెలియజేస్తున్నారు కావున సమ్మెను జయప్రదం చేయాలని కోరారు.

# ఎంపీ వద్దిరాజుకు దోకుపర్తి ఆహ్వానం

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ నాయకుడు దోకుపర్తి సుబ్బారావు కలిసి ఈనెల 23వతేదీన జరిగే తన కూతురు పెళ్లికి రావలసిందిగా కోరుతూ ఆహ్వానించారు. సుబ్బారావు-గోపీలక్ష్మీ దంపతుల ఏకైక కూతురు లోహిత పెళ్లి హైదరాబాద్ రాంపర్తి వాస్తవ్యులు పబ్బ బాలశేఖర్-ప్రసన్న దంపతుల ఏకైక కుమారుడు మణిదీప్ తో ఈనెల 23వతేదీ రాత్రి 9:27గంటలకు ఖమ్మంలోని గాంధీచౌక్ వాసవి గార్డెన్స్ ఫంక్షన్ హాలులో జరుగుతుంది. ఈ సందర్భంగా సుబ్బారావు తన బంధువులు సముద్రాల సత్యనారాయణ,మూర్తిలతో పాటు గురువారం మధ్యాహ్నం ఎంపీ వద్దిరాజును కలిసి శుభలేఖను అందజేసి సాదరంగా ఆహ్వానించారు.



# మత్స్య పరిశోధన కేంద్రంలో మత్స్యకారులు శిక్షణ తరగతులు సద్వినియోగం చేసుకోండి

(మొదటి పేజీ తరువాయి..)

భారతదేశంలో చేపల ఉత్పత్తి యొక్క ప్రస్తుత స్థితిగతుల గురించి తెలంగాణ మత్స్యకారులకు సంక్షిప్తంగా వివరించారు. అదేవిధంగా క్షేత్రస్థాయిలో పౌల్ట్రీ కం ఫిష్ కల్చర్, ఆక్వాపోనిక్స్ కల్చర్ సిస్టం, మరియు బయోఫ్లాక్ టెక్నాలజీల గురించి మత్స్యకారులకు క్లుప్తంగా వివరించారు. డాక్టర్ జి. గణేష్ ఎస్ఎంఎస్ (ఫిషరీష్), కృషి విజ్ఞాన్ కేంద్రం, పివిఎన్ఆర్ టి జివియు, మామునూరు, వరంగల్ (జిల్లా) మాట్లాడుతూ జలాశయాలో పంజారాలలో చేపల పెంపకం దడిలలో చేపల పెంపకం జలాశయాలలో చేప పిల్లల స్టాకింగ్ డెన్సిటీ (సాంద్రత)ల గురించి మత్స్య రైతులకు క్లుప్తంగా వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని మన తెలంగాణ మత్స్యశాఖ వారు సద్వని చేసుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్స్యకారులు ఖమ్మం, నిజాంబాద్, హనుమకొండ, కామారెడ్డి, కొమరం భీమ్, నగర్ కర్నూల్, సూర్యాపేట, హైదరాబాద్, మేడ్చల్, మల్కాజ్గిరి సిరిసిల్ల జిల్లా నుంచి సుమారు 30 మంది మత్స్యకారులు శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు



# పలు కుటుంబాలకు ఎమ్మెల్యే మట్టా పరామర్శలు



**సత్తుపల్లి మే15(ప్రజా జ్యోతి) :** మండల పరిధిలోని బేతుపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శివ వేణు వారి మాతృమూర్తి శివాలక్ష్మి తాయారమ్మ మృతిచెందగా, అదే గ్రామానికి చెందిన మన్నెన్ని రాఘవయ్య ఇటీవల మృతి చెందినారు. ఆయన దిశ దినకర్మ గురువారం కావడంతో,సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మృతి గల కారణాలు తెలుసుకొని కుటుంబ సభ్యులకు సంతాపం సానుభూతి వ్యక్తం చేసినారు. సానుభూతి వ్యక్తం చేసిన వారిలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ లు దోమ ఆనంద్ బాబు, భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, దొడ్డ శ్రీను, తోట సుజలా రాణి, బుక్కా కృష్ణవేణి, మలిరెడ్డి మురళి రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలకు మంత్రి తుమ్మల పరామర్శలు

**సత్తుపల్లి, మే 15 (ప్రజా జ్యోతి) :** మండల పరిధిలోని బేతుపల్లి గ్రామంలో గల కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు శివ వేణు వారి మాతృమూర్తి శివాలక్ష్మి తాయారమ్మ అనారోగ్యంతో ఇటీవల మృతిచెందినారు. అదే గ్రామానికి చెందిన మన్నెన్ని రాఘవయ్య ఇటీవల మృతి చెందినారు. ఆయన దశదినకర్మ గురువారం ఏర్పాటు చేయడంతో, ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు హాజరైనారు. వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మృతికి గల కారణాలు తెలుసుకొని కుటుంబ సభ్యులకు సంతాపం, సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట సీనియర్ కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, వేంపాటి లక్ష్మీనారాయణ, పాకలపాటి శ్రీనివాసరావు, వెల్ది జగన్ మోహన్ రావు, గ్రామస్తులు,తుమ్మల అభిమానులు పాల్గొన్నారు.

